TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 141 | శుక్రవారం 15-05-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-


## మూడో దశ ఎస్ఐఆర్..

## ఏపీ, తెలంగాణలో ఎప్పుడంటే..?





## ఎన్నికల అనంతరం హింసపై విచారణ..

### నల్లకోటులో హైకోర్టుకు మమత



## మెట్రోలో ప్రయాణించిన ఉబర్ సీఈఓ..


### అద్భుతం అంటూ ప్రశంసలు




ఉబర్ సీఈఓ దారా ఖోస్రోషాహి ఇటీవల భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో ప్రయాణం అద్భుతంగా ఉందంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ అవుతోంది.

# సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

- తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు
- మహిళా శక్తికి ప్రాధాన్యం ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి
- వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు
- హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు



"మహిళా శక్తికి గుర్తింపు ఇవ్వడం అన్ని రంగాల్లో ఎంతో అవసరం. మా ప్రభుత్వం లక్ష్యం అదే."




దేశంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజా) మహిళా సాధికారతలో కీలక ముందడుగు వేసింది. ఇప్పటివరకు పురుషులే నిర్వహించిన భారీ డంపర్ నిర్వాహణ బాధ్యతలను మహిళలకు అప్పగిస్తూ చరిత్ర సృష్టించింది.

### మహిళా శక్తికి గుర్తింపు

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు సింగరేణి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా కార్మికుల నైపుణ్యాన్ని గుర్తిస్తూ వారికి భారీ వాహనాల నిర్వహణలో అవకాశాలు కల్పిస్తోంది.



### సురక్షితంగా.. సమర్థంగా..

మహిళా డంపర్ ఆపరేటర్లకు అత్యాధునిక భధతా పరిజ్ఞానం, ప్రత్యేక మార్గదర్శకాలు అందించబడ్డాయి.

### మహిళలకు విస్తృత అవకాశాలు

- భారీ డంపర్ నిర్వహణలో మహిళలకు శిక్షణ
- క్లిష్టతర, సాంకేతిక బాధ్యతల నిర్వహణకు అవకాశం
- మహిళా కార్మికుల భాగస్వామ్యంతో సంస్థలో వైవిధ్యం
- ఆధునిక శిక్షణ, సురక్షిత వాతావరణంలో మహిళలకు మెరుగైన అవకాశాలు

### 13 మంది మహిళా ఉద్యోగులు శిక్షణ పూర్తి

సింగరేణి నిర్వహించిన హెవీ మోటార్ వెహికిల్ శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు భారీ డంపర్లను నడపడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా సంస్థ అధికారులు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



"సింగరేణిలో మహిళల భాగస్వామ్యం పెరగడం మా సంస్థకు గర్వకారణం. వారి నైపుణ్యం, కృషి సంస్థ విజయానికి మరింత బలం ఇస్తుంది" అని సింగరేణి యాజమాన్యం పేర్కొంది.

మహిళా శక్తి.. సింగరేణి భవిష్యత్తు | సమానత్వం • సాధికారత • అభివృద్ధి | సింగరేణి.. దేశానికి శక్తి



## చదువుతోనే సమాజంలో మార్పు: మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి పట్టణం: చదువుతోనే సమాజంలో మార్పు వస్తుందని, ప్రతి ఇల్లు ఓ గ్రంథాలయం కావాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంపై నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు భవనాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్, కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి ప్రారంభించారు. సాంస్కృతిక శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో పుస్తక కేంద్రం ఏర్పాటు చేసి రూ.10 లక్షల విలువైన పుస్తకాలు కొనుగోలు చేస్తానని మంత్రి జూపల్లి తెలిపారు.

## తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్ల విరాళం



2లో..

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

### కీలక అంశాలపై ఇరు నేతల చర్చలు

మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావుని భారతదేశంలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ కలిశారు. నందినగర్ నివాసంలో జరిగిన ఉన్నత స్థాయి భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీతో సమావేశం అయ్యారు. పరస్పర ప్రయోజనాలు, వ్యూహాత్మక అంశాలపై విస్తృతంగా చర్చించారు.



2లో..

## చివరిగింజ వరకు కొంటాం

### రైతులకు మంత్రి ఉత్తమ్ హామీ

### పొంగులేటితో కలిసి పాలేరు ధాన్యం కనుగోళ్లు పరిశీలన



2లో..

## వాహనశ్రేణి కుదించుకోవాలని


### మంత్రి లోకేశ్ నిర్ణయం



- వాహనశ్రేణి కుదించుకోవాలని మంత్రి లోకేశ్ నిర్ణయం
- కాన్వాయ్‌ను సగానికి తగ్గించాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలు
- ఇకపై లోకేశ్ కాన్వాయ్ రెండు వాహనాలకే పరిమితం
- జడ్ కేటగిరి భద్రత ఉన్నప్పటికీ సరళతకు ప్రాధాన్యం
- సీఎం క్యాంపు కార్యాలయంలో అల్పాహార విందుకు మంత్రుల హాజరు
- పలువురు మంత్రులు ఒక్కో వాహనంలోనే కార్యక్రమానికి చేరిక

2లో..

## తీవ్ర విషాదం...



### పెళ్లిదండలతోనే నవ వధువు మృతి..

పెళ్లి సందడితో కళకళలాడిన ఆ కుటుంబాల్లో ఒక్కసారిగా తీవ్ర విషాదం నెలకొంది.



2లో..

# సంపాదకీయం

## మారిన రాజకీయం..
## ప్రమాదంలో ప్రజాస్వామ్యం

ఇరవయ్యవ శతాబ్దం మొదటి ఐదు దశాబ్దాలు రెండు ప్రపంచ యుద్ధాలు, వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం జరిగిన ఉద్యమాలు చరిత్రను చాలా మలుపులు తిప్పాయి. మన దేశం కూడా ఆ చరిత్రలో భాగమే. గత ఎనిమిది దశాబ్దాలుగా భారతదేశంలో రాజ్యాంగం ఆధారిత ప్రజాస్వామ్య వ్యవస్థ అమలులో ఉంది. స్వాతంత్ర్యోద్యమ నేపథ్యంలో వచ్చిన కొన్ని నవలల్లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అని భావోద్వేగంతో ఒక మధ్యతరగతి ఒక పేదవాడికి చెపితే, "అయితే ఏమవుతుంది?" అని అమాయకంగా అడగడం మనోహర్ మలగాంకర్ తన 'బెండ్ ఇన్ గాంజెస్' అనే నవలలో రాశాడు. మన ప్రాంతంలో చాలా చర్చకు వచ్చిన కన్యాశుల్కంలోని జట్కావాడు... "భారతదేశానికి స్వాతంత్ర్యం రాబోతున్నది" అని గిరీశం అంటే-- "మన ఊరిలోని హెడ్ కానిస్టేబుల్ మారతాడా?" అన్న ప్రశ్న చాలా దూరదృష్టితో రాసిందే. సంభాషణ చాలా సాధారణమైనదిగా కనిపించినా బలప్రయోగం లేని ఒక రాజ్యం వస్తుందా అన్న పేదవాడి ప్రశ్న అప్పటికంటే ఇప్పుడు ఎక్కువ రెలవెంట్ అనిపిస్తుంది. ప్రజాస్వామ్యం అంటే రాజ్య బలప్రయోగం మీద నియంత్రణ.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చాలా ఆటుపోట్లకు గురయ్యింది. చాలా మూడవ ప్రపంచ దేశాలలో ఈ మాత్రం ప్రజాస్వామ్యం కొద్దికాలమైనా నిలువలేకపోయింది. చాలా దేశాలు నియంతృత్వంలోకి, సైనిక పాలనలోకి వెళ్లిపోయాయి. మన దేశంలో ప్రజాస్వామ్యం కొనసాగడానికి ఒక సమగ్రమైన రాజ్యాంగం తోడ్పడింది. బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలకమైన పాత్ర నిర్వహించాడనే కీర్తి ఆయనకు దక్కింది. రాజ్యాంగం మీద దాడి పెరిగిన కొద్దీ అంబేడ్కర్‌ను మననం చేసుకోవడం పెరుగుతున్నది. ఈ రాజ్యాంగంలోని ప్రాపంచిక దృక్పథం పెట్టుబడిదారీ ఆర్థిక నమూనాని ఒకవైపు అంగీకరిస్తూనే సోషలిస్టు సమాజ నిర్మాణం జరగాలని ఒక మధ్యేమార్గ ప్రయోగాన్ని వాగ్దానం చేసింది. ధనిక వర్గాలకి పెట్టుబడిదారీ పంథా, పేద వర్గాలకు సోషలిస్టు వ్యవస్థ అన్న ఒక మార్గం వేసే ప్రయత్నం చేసింది. దేశం ఎనిమిది దశాబ్దాలుగా ఒక చిక్కు మార్గంలోనే చిక్కుకుంది.

ఏ ప్రజాస్వామ్య వ్యవస్థ అయినా పేదల ప్రస్తావన లేకుండా, అసమానతల తగ్గింపు, అందరికీ అవకాశాలు, మనుషులంతా సమానమే అన్న భావన లేకుండా నిలువడం కష్టం. అందరూ సమానమే అన్న భావనను డా. అంబేడ్కర్ చాలా దూరదృష్టితో, ఎన్నికలలో రాజకీయంగా మనం సమానత్వాన్ని కల్పించాం. ఒక మనిషి, ఒక ఓటు, ఒకే విలువ. ఈ సమానత్వం ఆర్థిక, సామాజిక సమానత్వాన్ని సాధించకపోతే మనం ఎంతో కష్టపడి నిర్మించుకున్న ప్రజాస్వామ్య సౌధాన్ని ప్రజలు బద్దలుకొడతారు అని హెచ్చరిక చేశాడు. కానీ విచిత్రంగా సామాన్య ప్రజలు రాజ్యాంగాన్ని స్వంతం చేసుకుంటున్నారు, పాలకులు రాజ్యాంగం మీద దాడి చేస్తున్నారు.

ఎన్నికల రాజకీయాలలో రాజ్యాంగం కల్పించిన సమానత్వం డా. అంబేడ్కర్ ఆశించిన సమానత్వ దిశలో కాక సమాజంలోని తీవ్ర అసమానతలు ఎన్నికలను నిర్దేశించడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత ఎనిమిది దశాబ్దాలలో మొదటి రెండు దశాబ్దాలలో సోషలిస్టు నమూనా లాంటి వ్యవస్థ అన్న భావజాలం ప్రచారంలో ఉండేది. కానీ క్రమక్రమంగా పెట్టుబడిదారీ వ్యవస్థ బలపడుతూ వచ్చింది. ఇందిరాగాంధీ నాయకత్వంలో ఈ వైరుధ్యం కొంత స్పష్టత పొంది సమాజంలోని అసంతృప్తి విభిన్న ఉద్యమాలకు దారితీసింది. ఈ అసంతృప్తిని గ్రహించిన ఇందిరాగాంధీ పేదరికాన్ని రాజకీయాలలో ఒక ప్రధాన అంశంగా ముందుకు తీసుకురావడంతో ఎన్నికలలో పెద్ద ఎత్తున ఓట్లను సమీకరించుకోగలిగారు. ఆమె భావజాలం వల్ల ధనిక వర్గాల సమీకరణ బలపడడం, పేద వర్గాల ఆకాంక్షలు పెరగడం వల్ల వైరుధ్యాలు తీవ్రతరం కావడంతో సంక్షోభంలో చిక్కుకున్న ఇందిరాగాంధీ... రాజ్యాంగంలో ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కులను రద్దు చేసి, అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. భారతదేశంలోని 'రాజ్యాంగ ప్రజాస్వామ్యం' (కాన్‌స్టిట్యూషనల్ డెమోక్రసీ) ఎంత బలహీనంగా ఉందో ఒక్కసారి బయటపడింది. ఏ కారణం వల్ల ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ఎత్తివేసి ఎన్నికలు ప్రకటించిందో ఇప్పటికీ ఆ కారణాలు పూర్తిగా విశ్లేషించలేదు. ఆమె ఎన్నికలు ప్రకటించినప్పుడు జయప్రకాశ్ నారాయణ్, అటల్‌బిహారీ వాజ్‌పాయ్, అరుణ్‌శౌరి కలిసి ప్రతిపక్షాలు ఏం చేయాలి అని చర్చించినప్పుడు అరుణ్‌శౌరి ఎన్నికలను బహిష్కరించాలి అని ప్రతిపాదిస్తూ... "నియంత ఎప్పుడూ తన విజయాన్ని గ్యారెంటీ చేసుకోకుండా ఎన్నికలకు వెళ్లరు" అని అంటే, "ప్రజలను మనం అంత తక్కువ అంచనా వేయకూడదు. సమాజం భయంలో ఉన్న మాట వాస్తవం. జనాన్ని మనం సమీకరించగలిగితే వ్యక్తులుగా భయపడుతున్న వాళ్లే సమిష్టిలో ధైర్యాన్ని కూడగట్టుకుంటారు. భయానికి మందు సమిష్టిలోనే ఉంది" అని జయప్రకాశ్ నారాయణ్ చెప్పారని అరుణ్‌శౌరి వ్యక్తిగత చర్చలో నాతో అన్నాడు. అటల్‌బిహారి వాజ్‌పాయ్ కూడా జేపీ వాదనతో అంగీకరించడంతో ఎన్నికలలో పాల్గొనాలనే నిర్ణయం తీసుకున్నామని అరుణ్‌శౌరి అన్నాడు.

ఎన్నికల రాజకీయ చరిత్రలో మనదేశంలో 1977లో మొదటిసారిగా ప్రజలు భయం నుంచి బయటపడి అధికార పార్టీనే కాక, వ్యక్తిగతంగా ఇందిరాగాంధీని కూడా ఓడించారు. అప్పటి వరకు బలమైన నాయకుడు లేదా నాయకత్వం కేంద్రంగా నడిచే రాజకీయాల స్థానంలో సమిష్టి నాయకత్వం అధికారంలోకి వచ్చింది. భావజాలపరంగా భిన్న భావజాలాలున్న కమ్యూనిస్టు పార్టీ, జార్జ్ ఫెర్నాండెజ్, జగ్జీవన్‌రాం, మొరార్జీ దేశాయ్, అటల్‌బిహారీ వాజ్‌పాయ్, అడ్వాణీ... ఈ సమిష్టి నాయకత్వంలో భాగం. ఇంత వైవిధ్యమైన, వైరుధ్యమైన సంకీర్ణ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలవలేకపోయింది. ఎన్నికలలో ప్రజలు అంత పెద్ద ఎత్తున మద్దతు ఇచ్చినా, అంత ప్రజాబలం ఉన్నా జనతా పార్టీ కూలిపోవడం వెనుక ఓట్ల రాజకీయాల కంటే భిన్న ప్రయోజనాల మధ్య వైరుధ్యాలు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నదన్నది ఒక వాస్తవ అనుభవంలోకి వచ్చింది. ఇందిరాగాంధీ రెండవసారి గెలిచినప్పుడు ఆమె రాజకీయ పరిభాషలో చాలా మార్పు వచ్చింది. ప్రధానంగా ఆమె పేదల గురించి మాట్లాడడం చాలావరకు తగ్గించింది. భిన్న వర్గాల మధ్య వైరుధ్యాలు ఎక్కడికి దారితీస్తాయో అన్న అనుమానంతో 'దేశ సమగ్రత, సమైక్యత' అనే నినాదాన్ని ముందుకు తీసుకువచ్చింది. దీంతో బాటు తన సోషలిస్టు భావజాలం స్థానంలో పెట్టుబడిదారీ మార్గమే ఏకైక మార్గం అనే నిర్ణయానికి రావడం, ఆమె హఠాన్మరణంతో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి కావడంతో రాజ్యాంగంలోని సోషలిస్టు భావజాలం గురించి మాట్లాడడం దాదాపు రద్దైపోయింది. పెట్టుబడిదారీ పంథా నియో లిబరలిజం అవతారం తీసుకోవడంతో దానికుండే కొన్ని కనీస ప్రమాణాలు-- ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడం, ధనప్రవాహం నిరోధించడం, రాజ్యాంగ సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడడం, విశ్వవిద్యాలయాలు సృజనాత్మక సంస్థలుగా పనిచేయడం-- లాంటివి కూడా పాటించలేదు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల రాజకీయాల స్వభావమే మారిపోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రజాస్వామ్యం అనే భావనను విస్తృతంగా ఉపయోగించి పెరుగుతున్న సంపదకు ఒక గౌరవాన్ని కలిగించే ప్రయత్నం చేస్తుంది. కొంతవరకు ప్రజల మద్దతును కూడగడుతుంది. నియో లిబరలిజానికి ఆ అవసరం కూడా లేకుండా పోయింది. రాజ్య స్వభావమే చాలా మార్పునకు గురయింది. సంపద జగన్నాథ రథచక్రాల లాగా ముందుకు పోతున్నది. ఇందిరాగాంధీ 1970లలో అప్పటి వైరుధ్యాల వల్ల రాజ్యాంగాన్ని తాత్కాలికంగా పక్కకు పెడితే, అప్పటి ప్రతిపక్షాలు పోరాడాయి. కాని కలిసి పనిచేయలేకపోయాయి. కనీసం జనతాపార్టీ కొంతకాలం అయినా అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు అప్పటి సంక్షోభం కంటే తీవ్రమైనదైనా ప్రతిపక్షాలు కలిసే ప్రయత్నమే ముందుకు సాగడం లేదు. కలిసి ఎన్నికలలో పోటీచేయడం సాధ్యమే కావడం లేదు. వీటిని కలపడానికి ఒక జయప్రకాశ్ నారాయణ్ వంటి నాయకుడెవ్వరూ లేరు. ఎన్నికలు సారంలోనే కాదు రూపంలో కూడా మారిపోయాయి. ఎన్నికలే ప్రజాస్వామ్యం కాదు. అవి ప్రజాస్వామ్యంలో ఒక భాగం. నిజమైన ప్రజాస్వామ్యం ప్రజాచైతన్య స్థాయిని బట్టి, నిరంతర జాగరూకతను బట్టి, సమస్యలకు సమిష్టిగా స్పందించే ఒక సజీవ పౌరసమాజం మీద ఆధారపడి ఉంటాయి. రాజ్యాంగాన్ని, ఎన్నికల వ్యవస్థని, ప్రజాస్వామ్యాన్ని ఒక మానవీయ సమసమాజ స్వప్నాన్ని కాపాడుకోవడం ఇప్పుడు చాలా అవసరం.

## తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్ల విరాళం

మొదటి పేజీ తరువాయి

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టులకు భారీ విరాళం అందింది. రిలయన్స్ సంస్థ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ గురువారం దేవస్థానానికి సంబంధించిన శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1.51 కోట్ల విరాళం అందజేశారు. ఈ మేరకు ఆయన శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణకు విరాళం డీడీని అందజేశారు.

## చివరిగింజ వరకు కొంటాం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో వరి రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. గురువారం కూసుమంచి మండలం పాలేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్, హమాలీల విషయంలో కొంత ఇబ్బంది ఉందని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ఆ సమస్యను ప్రభుత్వం పరిష్కరింస్తోందని పేర్కొన్నారు. యాసంగిలో 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. బిహార్, పశ్చిమబెంగాల్ నుంచి ఎక్కువగా హమాలీలు తెలంగాణకు వస్తారని చెప్పుకొచ్చారు. ఇటీవలే పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు జరగడం వల్ల హమాలీల కొరత ఏర్పడిందని తెలిపారు. కేవలం ధాన్యం తరలించడానికి లారీలు, డీసీఎంలు ఏర్పాటు చేయాలని అన్నిజిల్లాల కలెక్టర్‌లకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు జారీచేశారు.

## కెటిఆర్‌తో ఆస్ట్రేలియా హైకమిషన్ భేటీ

మొదటి పేజీ తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో ఆస్ట్రేలియా పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, సాంకేతిక రంగంలో పరస్పర సహకారం, విద్యారంగంలో నూతన భాగస్వామ్యాల గురించి ప్రస్తావించారు.

పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న కేటీఆర్‌తో ఈ అంశంలో అనేక అంశాలపై చర్చించారు. ఐటీ, గ్రీన్ ఎనర్జీ, ఫార్మా, ఇన్నోవేషన్ రంగాల్లో హైదరాబాద్ కేంద్రంగా జరుగుతున్న అభివృద్ధిపై మాట్లాడారు. తెలంగాణ, ఆస్ట్రేలియా మధ్య సహకారం భవిష్యత్తులో స్థానిక యువతకు మరిన్ని అంతర్జాతీయ అవకాశాలను కల్పిస్తుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఉన్న దృఢమైన మైత్రిని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే దిశగా తీసుకునే చర్యలపై చర్చించారు. ఆస్ట్రేలియా ప్రతినిధులతో జరిగిన ఈ భేటీపై సంతోషం వ్యక్తం చేశారు కేటీఆర్. ఈ భాగస్వామ్యం ఇరుదేశాల ఆర్థిక వ్యవస్థలకు, సాంస్కృతిక బంధాలకు మరింత బలాన్ని చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## సింగరేణిలో మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకం

**తొలిసారిగా భారీ డంపర్లను నడపనున్న మహిళా కార్మికులు**

**మహిళా శక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆదేశంపై స్పందించిన సింగరేణి**

**వివిధ క్లిష్టతర బాధ్యతల నిర్వహణపై మహిళలకు అవకాశాలు**

**హెవీ మోటార్ వెహికిల్ శిక్షణను పూర్తి చేసిన 13 మంది మహిళా ఉద్యోగులు**

మొదటి పేజీ తరువాయి

మహిళాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థలో కూడా మహిళా శక్తికి తగు ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాలని ఆదేశించడంతో సింగరేణి చరిత్రలో తొలిసారిగా భారీ డంపర్ల ఆపరేటర్లుగా కొందరు మహిళలకు కంపెనీ అవకాశం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశంపై సింగరేణి యాజమాన్యం మహిళా డంపర్ ఆపరేటర్ల నియామకానికి శ్రీకారం చుట్టింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు, ఓవర్ బర్డెన్ ను గని క్వారీ నుండి ఉపరితలానికి రవాణా చేయడానికి యాజమాన్యం 60 నుంచి 100 టన్నుల భారీ డంపర్లను వినియోగిస్తుంది. సింగరేణిలో గత 50 ఏళ్లుగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ గనుల్లో ఇప్పటివరకు కేవలం మగ ఆపరేటర్లు మాత్రమే ఈ భారీ డంపర్ లను నడుపుతూ వస్తున్నారు. ఎందుకంటే ఈ డంపర్లను నడపడం కొంత కష్టంతో పాటు శారీరక దృఢత్వం, డ్రైవింగ్ నైపుణ్యం అవసరమై ఉంటాయి, పైగా మండే ఎండల్లోనూ, భారీ వర్షాలు, తీవ్రమైన చలి పరిస్థితులను తట్టుకొని మూడు షిఫ్టుల్లో కూడా డంపర్లు నడపాల్సి ఉంటుంది. ఇంత కష్టతరమైన పనిని పురుష ఆపరేటర్లు మాత్రమే నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే సింగరేణి సంస్థలో ఇటీవల మహిళా ఉద్యోగుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వచ్చింది. మహిళా శక్తిని సద్వినియోగం చేసుకోవాలని, వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను కూడా వినియోగించడానికి తగు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో డంపర్ ఆపరేటర్లుగా పని చేయడానికి ఆసక్తి గల మహిళా ఉద్యోగుల నుంచి దరఖాస్తులను కోరింది. మొదట దాదాపు 35 మంది వరకు ముందుకు వచ్చారు. అయితే భారీ డంపర్లను నడపడానికి వారికి అంతకుముందే సాధారణ డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు భారీ వాహనాలను నడిపే లైసెన్స్ కూడా అవసరమై ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకున్న యాజమాన్యం సిరిసిల్లలో ఉన్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ (టైడ్స్)అనే సంస్థ ద్వారా ఆసక్తి గల మహిళలకు కంపెనీ ఖర్చులతో భారీ వాహనాలపై ఉచిత డ్రైవింగ్ శిక్షణను అందించింది. ౘక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న 13 మంది మహిళా ఉద్యోగులు తాము డంపర్ ఆపరేటర్లుగా పనిచేయటానికి సంసిద్ధంగా ఉన్నామని కంపెనీకి తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికీ త్వరలో విడుదలయ్యే డంపర్ ఆపరేటర్ల నియామకల్లో అవకాశం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ కూడా ఆ దిశగా కీలక అడుగులు వేస్తోంది. పురుషులకు మాత్రమే పరిమితమైన కఠినమైన పనుల్లో మహిళలకు సైతం ప్రాధాన్యతనిస్తూ సింగరేణి సంస్థ తొలిసారిగా డంపర్ ఆపరేటర్లుగా మహిళలకు కూడా అవకాశం కల్పించటానికి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది, ఈ విధంగా అనతి కాలంలోనే సింగరేణి సంస్థలో భారీ డంపర్లపై మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కనపడే అవకాశం ఉంది. సందర్భంగా కొందరు మహిళా ఆపరేటర్లు మాట్లాడుతూ, భారీ డంపర్లను నడపడం శారీరక కష్టం, నైపుణ్యంతో కూడుకున్న పని అని, తాము చేయగలమో లేదో అని కొంత భయపడినప్పటికీ,

స్వయంగా డంపర్లు నడుపుతున్నప్పుడు తాము కూడా ఇటువంటి పనులు

## మూడో దశ ఎస్ఐఆర్..
## ఏపీ, తెలంగాణలో ఎప్పుడంటే..?

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: మూడో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు 16 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ ప్రక్రియ నిర్వహించనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, హరియాణా, ఝార్ఖండ్, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఒడిశా, పంజాబ్, సిక్కిం, ఉత్తరాఖండ్, త్రిపుర ఉన్నాయి. ఈ దశలో 3.94 లక్షల మందికిపైగా బూత్ స్థాయి అధికారులు.. 36.73 కోట్ల మంది ఓటర్ల వద్దకు వెళ్లనున్నారు. డిసెంబర్ 23న త్రిపురతో మూడో దశ ఎస్ఐఆర్ ప్రక్రియ ముగియనుంది. ఎస్ఐఆర్‌కు సహకరించాలని అన్ని రాజకీయ పార్టీలకు ఈసీ విజ్ఞప్తి చేసింది. ఏపీలో జూన్ 5 నుంచి 14 వరకు ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. అదే నెల 15 నుంచి జులై 14 వరకు సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించనున్నారు. అనంతరం జులై 21న ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటిస్తారు. జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారు.

తెలంగాణలో జూన్ 15 నుంచి 24 వరకు సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటి సర్వే చేపడతారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రకటించి.. అదే రోజు నుంచి సెప్టెబర్ 28 వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రకటించనున్నారు.

## ఎన్నికల అనంతరం హింసపై విచారణ..

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నల్ల కోటు ధరించి.. కలకత్తా హైకోర్టుకు వచ్చారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో చోటు చేసుకున్న హింసాత్మక ఘర్షణల కు సంబంధించిన కేసుపై ఆమె స్వయంగా వాదనలు వినిపించనున్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత, న్యాయవాది అయిన కల్యాణ్ బందోపాధ్యాయ్ కుమారుడు శిర్షన్య ఈ పిటిషన్ దాఖలు చేశారు.

మమత నల్ల కోటు ధరిస్తూ.. కోర్టుకు వస్తున్న దృశ్యాలను తృణమూల్ కాంగ్రెస్ ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇది ఆమె నిబద్ధతకు నిదర్శనంగా అభివర్ణించింది. 'బెంగాల్ ప్రజలకు అవసరమైన సమయంలో ఎప్పుడూ మమత వారికి అండగా నిలుస్తారు. సత్యం, న్యాయం, రాజ్యాంగ విలువల కోసం తన పోరాటానికి కట్టుబడి ఉంటారు. ద్వేషపూరిత రాజకీయాలకు అతీతంగా నిలుస్తారు. కరుణ, ధైర్యం, దృఢ విశ్వాసాన్ని ఆమె ప్రదర్శిస్తున్నారు. అన్యాయమైన సర్‌తో పాటు భాజపా అనాగరిక ప్రవర్తను ఆమె బలంగా వ్యతిరేకిస్తారు' అని ఆ పోస్టులో రాసుకొచ్చింది. కాగా.. ఎన్నికలకు ముందు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విచారణలో భాగంగా దీదీ సుప్రీం కోర్టులో స్వయంగా వాదనలు వినిపించిన సంగతి

## మెట్రోలో ప్రయాణించిన ఉబర్ సీఈఓ..

మొదటి పేజీ తరువాయి

మోదీ జాకెట్ ధరించి.. ఒక సాధారణ ప్రయాణికుడిలా ఖోస్రోషాహి మెట్రోలో ప్రయాణించారు. 'లక్షలాది మంది ప్రజలు తమ రోజువారీ విధులకు వెళ్లేందుకు ఈ మెట్రోను ఉపయోగిస్తున్నారు' అని ఆయన అన్నారు. ఉబర్ యాప్ ద్వారా మెట్రో టికెట్ బుక్ చేసుకుని తన ప్రయాణాన్ని పూర్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రయాణం ఎంతో సాఫీగా, సమర్థవంతంగా సాగిందన్నారు. సాధారణ ప్రజలకు ఇది అందుబాటు ధరలో ఉందని, నమ్మదగినదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉబర్ కేవలం కార్ రైడ్‌లకే పరిమితం కాదన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటో, బస్సులు, మెట్రో వ్యవస్థలతో సహా అన్ని రవాణా మార్గాలను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకురావడమే తమ కంపెనీ లక్ష్యమన్నారు. భారత్‌లోని ప్రజా రవాణా వ్యవస్థలతో ఉబర్ తన భాగస్వామ్యాన్ని పెంచుకుంటుందన్నారు. దేశవ్యాప్తంగా తమ యాప్ ద్వారా కోటికి పైగా మెట్రో రైడ్‌లు బుక్ అయ్యాయన్నారు.

అమరావతి: జడ్ కేటగిరి భద్రతలో ఉన్న మంత్రి నారా లోకేశ్ (ఛీుతీుు వాశీని౨ంష్ట్ర) తన వాహనశ్రేణిని కుదించుకోవాలని నిర్ణయించారు. కాన్వాయ్‌ని సగానికి కుదించాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలిచ్చారు. దీంతో లోకేశ్ కాన్వాయ్ రెండు వాహనాలకే పరిమితం కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతలో ఉన్న లోకేశ్‌కు నిబంధనల ప్రకారం తగినన్ని వాహనాలు ఉండాలి. అయినా, తన కాన్వాయ్‌ని తగ్గించాలని ఆదేశించారు.

## వాహనశ్రేణి కుదించుకోవాలని

మొదటి పేజీ తరువాయి

ఒక్కో వాహనంలోనే వచ్చిన మంత్రులు

సీఎం క్యాంపు కార్యాలయంలో లోకేశ్‌తో అల్పాహార విందుకు పలువురు మంత్రులు హాజరయ్యారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్కార్ట్ వాహనం కూడా లేకుండానే అక్కడి వచ్చారు. మంత్రులు అనిత, సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారధి, మండిపల్లి, డీఎస్‌బీవీ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు ఎస్కార్ట్ కాకుండా ఒక్కో వాహనంలోనే చేరుకున్నారు.

## పెళ్లిదండలతోనే నవ వధువు మృతి..

మొదటి పేజీ తరువాయి

విశాఖపట్నం: పెళ్లి సందడితో కళకళలాడిన ఆ కుటుంబాల్లో ఒక్కసారిగా తీవ్ర విషాదం నెలకొంది. విశాఖలోని అగనంపూడి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ వధువు మృతిచెందింది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అగనంపూడి ప్రాంతానికి చెందిన నరసింగరావుకు వాడచీపురుపల్లికి చెందిన రామేశ్వరితో బుధవారం రాత్రి వివాహమైంది. వాడచీపురుపల్లిలోని వధువు ఇంట్లో పెళ్లి జరిగింది. గురువారం మధ్యాహ్నం వరుడి ఇంటికి నూతన దంపతులు బయల్దేరారు. ఈ క్రమంలో అగనంపూడి సమీపంలో కారు అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వధువు రామేశ్వరి మృతిచెందగా.. వరుడు నరసింగరావుతో పాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెళ్లిదండలతో ఉండగానే వధువు మృతిచెందడం స్థానికులను కలచివేసింది. ఈ ప్రమాదం ఇరు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
శుక్రవారం 15-05-2026

# ఈ నెల 22వ తేదీన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ

**- నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలిపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**




రాజన్న సిరిసిల్ల, మే - 14 ప్రజా దివాస్
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 22వ తేదీన శుక్రవారం జిల్లా స్థాయి సభ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 22 వ తేదీన శుక్రవారం జిల్లాస్థాయి సభ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు.లబ్ధిదారుల అభిప్రాయాలను అందరికీ వివరించాలని పేర్కొన్నారు. మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్మాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 18 నుంచి పర్యాటక శాఖ, యువజన వారోత్సవాలు ఈ నెల 18 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యాటక శాఖ, యువజన వారోత్సవాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 18 వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 2 కే రన్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ నెల 21వ తేదీన షెడ్యూల్ ప్రకారం ప్లే అండ్ పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే లో భాగంగా సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలకు హాజరవుతున్న పిల్లలతో స్పోర్ట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ నెల 22 వ తేదీన పర్యాటక, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, అదే రోజు జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, 23 వ తేదీన మెగా జాబ్ మేళా చేపట్టాలని తెలిపారు. మిగతా కార్యక్రమాలు ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు.సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, పరిశ్రమల శాఖ అధికారులు హనుమంతు, భారతి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బండి భగీరథ్ కనిపిస్తే చెప్పండి.. కరీంనగర్‌లో వాల్‌పోస్టర్ల కలకలం





కరీంనగర్/ప్రజాదివాస్ మే 14
కరీంనగర్‌లో వాల్‌పోస్టర్లు కలకలం రేపాయి. కేంద్ర హోం శాఖ సహాయ మత్రి బండి సంజయ్ తనయుడు బండి భగీరథ్ కనబడటంలేదని కరీంనగర్ వ్యాప్తంగా పోస్టర్లు వెలసిపోవడంతో స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోక్స్ కేసులో విచారణ ఎదుర్కోవాల్సిన బండి భగీరథ్ కనిపించడం లేదని ఎవరికైనా కనిపిస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరుతూ జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాల్లో భారీగా పోస్టర్లు వెలిశాయి. కరీంనగర్ బస్టాండ్, తెలంగాణ చౌక్ , పార్కు వద్ద ఎస్ఆర్ఆర్ కాలేజ్ గేట్ ముందు ఇతర ప్రాంతాల్లో భగీరథ్ కనబడుట లేదని వెలిసిన పోస్టర్లు నగరంలో సంచలనం సృష్టిస్తోంది. ఓ ఇద్దరు కలిసిన ఇదే విషయంపై చర్చించుకోవడం గమనార్హం.

# బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలి:జిల్లా ఎస్పీ





రాజన్న సిరిసిల్ల జిల్లా మే 14 ప్రజా దివాస్
గోవుల అక్రమ రవాణా వంటి సమాచారం హెల్ప్‌లైన్ నంబర్ 8712537826 కు అందించాలి రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు,సామరస్య వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గారు హిందు సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు.గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో హిందు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా సరిహద్దుల్లో మూడు చెక్ పోస్ట్ లు ఏర్పాటుతో పాటుగా ప్రతి స్టేషన్ పరిధిలో 24/7 వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాడం జరిగిందన్నారు.పశువుల రవాణాపై 1977 నాటి గోవధ నిరోధక చట్టం, 1978 నాటి ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ యానిమల్స్ రూల్స్, 1960 నాటి ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ చట్టాలను కచ్చితంగా అమలు చేయాడం జరుగుతుదన్నారు. పశువుల రవాణా నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని, పశువుల రవాణాపై అనుమానాల పేరుతో రోడ్ల దిగ్బంధనలు , ఘర్షణాత్మక పరిస్థితులు సృష్టించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు అవసరమైతే రౌడీ,సస్పెక్ట్ షీట్లు కూడా తెరవబడతాయని స్పష్టం చేశారు.గత సంవత్సరం రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఈసందర్భంగా గుర్తు చేశారు.పశు వుల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ 8712537826 కి లేదా నోడల్ అధికారి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ 87126 56410 కి లేదా పోలీస్ వారికి సమాచారం అందించాలని,పశువులను అక్రమంగా తరలించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని ఎస్పీ స్పష్టం చేశారు.సీజ్ చేసిన పశువుల కోసం జిల్లాలో 09 ఆశ్రయ కేంద్రాలు ఉన్నాయని,ఆశ్రయా కేంద్రాల వద్ద వెటర్నరీ డాక్టర్ తో పాటుగా మేత, నీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈసమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ రవి, ఎస్.ఐ శ్రీకాంత్ హిందూ సంఘాలు ప్రతినిధులు పాల్గొన్నారు.

# దొరికిన జ్యువెల్లరీ దోపిడీ దొంగలు.. నేడు మీడియా ముందుకు



కరీంనగర్/ప్రజాదివాస్ మే 14
రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెల్లరీ దోపిడీ కేసు ఓ కొలిక్కి వచ్చింది. ఈ ముఠాకు సంబంధించి ఇద్దరు దొంగలను ఇప్పటికే పోలీసుల అదుపులోకి తీసుకోవడం, మిగిలిన వారికోసం ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో గురువారం ఉదయం పదకొండు గంటలకు కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ప్రెస్‌మీట్ పెట్టనున్నారని పోలీసు వర్గాలు ప్రకటించాయి. ఈ నెల 3న దోపిడీ దొంగలు నగల షాపును లూటీ చేసి సవాల్ విసరగా, పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.
అన్ని కోణాల్లోనూ లోతైన దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకున్న విషయం బయటకు వచ్చింది. అయితే ఈ ఇద్దరే చిక్కారా..? ఇంకా పోలీసుల చేతిలో ఎవరైనా ఉన్నారా..? అన్నది గురువారం బహిర్గతం కానున్నది. అలాగే, నగల షాపులో ఎత్తుకెళ్లిన నగల విలువ ఎంత అన్నది ఇప్పటివరకు స్పష్టంగా బయటకు రాలేదు. కిలో నుంచి నాలుగు కిలోల ఆభరాణాలు పోయినట్టు రకరకాలుగా వార్తలు వస్తుండగా, నేడు సీపీ నిర్వహించే ప్రెస్‌మీట్‌కు ప్రాధాన్యత సంతరించుకున్నది.

# నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, నాబార్డ్, పరిశ్రమల శాఖ, తహసీల్దార్లు ఇతర శాఖల అధికారులతో సమీక్ష**




రాజన్న సిరిసిల్ల, మే -14 ప్రజా దివాస్
జిల్లాలో నూతన గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ), స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (ఎస్ డబ్ల్యూసీ), నాబార్డ్, పరిశ్రమల శాఖ, ఎల్ డీ ఎం తహసీల్దార్లు, మార్క్ ఫెడ్, మార్కెటింగ్ శాఖ ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎఫ్ సీఐ, ఎస్ డబ్ల్యూసీ, మార్క్ ఫెడ్ తదితర శాఖల ఆధ్వర్యంలో పంట ఉత్పత్తుల నిల్వ కోసం గోడౌన్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. స్థలాలు గుర్తించాలని, నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరితగతిన పనులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, మార్క్ ఫెడ్ అధికారి హబీబ్, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ నరసింహ, నాబార్డ్ డీడీఎం దిలీప్, పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జున రావు, ఎస్ డబ్ల్యూసీ, ఎఫ్ సీ ఐ అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన ధాన్యం తరలించాలి

**కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



ఎల్లారెడ్డిపేట/ గంభీరావుపేట, మే 14 ప్రజా దివాన్
కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరితగతిన తరలించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్, గంభీరావుపేట మండల కేంద్రం, మండలంలోని మల్లారెడ్డిపేట, ముస్తాఫానగర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం తనిఖీ చేశారు. లారీల కొరత లేకుండా వాహనాలను సమకూర్చాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే గంభీరావుపేట మండలం లింగన్నపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్, లక్ష్మీనారాయణ ఇండస్ట్రీస్, కొత్తపల్లిలోని వాయుపుత్ర ఇండస్ట్రీస్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేసి.. ధాన్యం లారీలను వెంట వెంటనే అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు. హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు.
పరిశీలనలో గంభీరావుపేట తహసీల్దార్ మారుతి రెడ్డి, అధికారులు, కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు, ఏటీఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి.

**- ప్రతి బ్యాంక్, ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాలు,అలారం సిస్టం ఏర్పాటు చేయాలి.**
**- సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి.**






రాజన్న సిరిసిల్ల జిల్లా మే 14 ప్రజా దివాస్
బ్యాంకు అధికారులు, సిబ్బంది పోలీస్ అధికారులతో సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గారి ఆదేశాల మేరకు ఈరోజు సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ప్రతి ఏటీఎం కేంద్రంలో సెక్యూరిటీ గార్డు, నాణ్యమైన సీసీ కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలని తెలిపారు.దోపిడీ లేదా అనుమానాస్పద ఘటనల సమయంలో సిబ్బంది ఎలా స్పందించాలనే విషయంపై ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. బ్యాంకులోకి వచ్చే వ్యక్తులను తనిఖీ చేసేందుకు ప్రవేశ ద్వారం వద్ద ఊఎఫ్‌వీఊ (డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్) ఏర్పాటు చేయడంతో పాటు, గార్డులకు ఎ౦వీఊ (హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్) అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.రాత్రి సమయల్లో ఏటీఎంలలో నగదు తక్కువ ఉండేలా చూసుకోవాలిని,ఏటీఎంలలో నగదు నింపే సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందిస్తే, ఆ ప్రాంతంలోని బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు ప్రతి బ్యాంకు అధికారికి, సిబ్బందికి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ఫోన్ నంబర్లు తప్పనిసరిగా తెలిసి ఉండాలని సూచించారు.సెక్యూరిటీ గార్డును బ్యాంకు లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, వారి పూర్తి వివరాలు, ఫోటోలు బ్యాంకు వద్ద భద్రపరచాలని తెలిపారు. కొత్తగా లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమితులయ్యే సిబ్బంది విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.చాలా దొంగతనాల్లో నిందితులు సీసీ కెమెరాలపై స్ప్రే చేసి వాటిని పనిచేయకుండా చేయడం, ఊఎ=లను దొంగిలించడం లేదా ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. అందువల్ల ఊఎ=లను కనిపించని సురక్షిత ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు.బ్యాంకుల లోపల కానీ, పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని బ్యాంక్ అధికారులకు సూచించారు.సమావేశంలో సిరిసిల్ల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లాలో విద్యుదాఘాతంతో
# కౌలు రైతు మృతి

బోయినిపల్లి మండలం / ప్రజాదివాస్ మే 14
మామిడి తోటలో విద్యుత్ వైర్లు తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ కౌలు రైతు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన గురువారం చోటుచేసుకుంది.



వేములవాడ రూరల్ సిఐ ఎం. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గన్నేబోయిన చంద్రయ్య (49) బోయినిపల్లి మండలం కోరం గ్రామ శివారులోని ఓ మామిడి తోటను కౌలుకు తీసుకున్నాడు. తోటలో అమర్చిన విద్యుత్ వైర్లను తొలగించే క్రమంలో, చంద్రయ్య ఆ వైరును చేతికి చుట్టుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో వైరు మధ్యలో ఉన్న జాయింట్ వద్ద విద్యుత్ ప్రవహించి, ఒక్కసారిగా అతని ఎడమ చేతి మణికట్టుకు షాక్ తగిలింది. దీంతో చంద్రయ్య అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించగా, అప్పటికే అతను మృతి చెంది ఉన్నాడు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెల్లడించారు. చంద్రయ్య మృతితో మద్దులపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# కొనరావుపేట మండలం ఎగ్లస్పూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యం లో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

కొనరావుపేట మండలం/ ప్రజాదివాస్ మే 14
కొనరావుపేట మండలంలోని ఎగ్లస్పూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గురువారం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు వేసవిలో ఎండలు విపరీతంగా పెరగడంతో



ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో కూలీలకు ఇబ్బందులు కలగకుండా మంచినీరు, నీడ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మజ్జిగ పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉదయం వేళల్లోనే పని ముగించుకుని, జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కూలీలకు ఎండల తీవ్రత నుండి ఉపశమనం కలిగించేందుకు మజ్జిగ పంపిణీ చేశారు ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పసుల పోసయ్య ఉపసర్పంచ్ నామాల ఉమ. వార్డు మెంబెర్స్ పిల్లి వెంకటేష్. లోకుర్తి సుమలత. పసుల జ్యోతి.దప్పుల శోభా పాల్గొన్నారు

# ఇల్లంతకుంటలో ప్రస్తుతం రైతుల ఆందోళన ఉద్రిక్తంగా కొనసాగుతోంది.

రాజన్న సిరిసిల్ల జిల్లా మే 14 ప్రజా దివాస్
సన్‌ఫ్లవర్ పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలంటూ పెద్ద ఎత్తున రైతులు రోడ్డెక్కారు.ఈరోజు ఉదయం నుంచే ఇల్లంతకుంట ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.సన్‌ఫ్లవర్ పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.రైతుల మాటల్లో చెప్పాలంటే...ఈ సీజన్‌లో భారీ ఆశలతో సన్‌ఫ్లవర్ సాగు చేశామని, కానీ పంట చేతికి వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మార్కెట్‌లో ప్రైవేట్ వ్యాపారులు చాలా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, క్వింటాల్‌కు వేల రూపాయల నష్టం వస్తోందని రైతులు చెబుతున్నారు.దీంతో పెట్టుబడులు కూడా తిరిగి రావడం లేదని వాపోతున్నారు.ముఖ్యంగా ఎరువులు, విత్తనాలు, కార్మిక ఖర్చులు పెరిగిపోయాయని మద్దతు ధరతో పాటు ప్రభుత్వం పంటను కొనుగోలు చేయకపోవడం రైతులను తీవ్ర నిరాశకు గురి చేస్తోందని అంటున్నారు.ఇంకా మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే కొంతమంది రైతులు ఇప్పటికే అప్పులు చేసి పంట సాగు చేశామని, ఇప్పుడు పంట అమ్ముడుపోక కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని కన్నీటి పర్యంతమవుతున్నారు.ఇల్లంతకుంట మీదుగా వెళ్లే వాహనాలు భారీగా నిలిచిపోయాయి.ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.అయితే రైతులు మాత్రం ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామని చెబుతున్నారు.ఇక అధికారులు చెబుతున్నదేమిటంటే...ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు సన్‌ఫ్లవర్ కొనుగోలు పై స్పష్టమైన ఆదేశాలు రాలేదని, అధికారులు



చెబుతున్నారు,ఈ నేపథ్యంలో రైతులు ఒకటే డిమాండ్ చేస్తున్నారు,వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, కనీస మద్దతు ధరకు ప్రభుత్వం సన్‌ఫ్లవర్ పండించిన పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రస్తుతం ఇల్లంతకుంటలో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉన్నప్పటికీ పోలీసులు, రెవెన్యూ అధికారులు రైతులతో చర్చలు జరుపుతున్నారు.ప్రభుత్వం స్పందిస్తుందా..? రైతుల ఆందోళనకు ఎలాంటి పరిష్కారం లభిస్తుందా అనేది చూడాలి.

# బీసీ హాస్టల్ విద్యార్థికి ప్రభుత్వ ప్రోత్సాహకం.. ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన వేములవాడ విద్యార్థి

**- విద్యార్థి సృజన్‌కు రూ.10 వేల నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం**

వేములవాడ/ప్రజాదివాస్ మే 14
వేములవాడ పట్టణానికి చెందిన విద్యార్థి వెల్దండి సృజన్ విద్యలో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ప్రోత్సాహకాన్ని అందుకొని స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాడు. వెల్దండి సదానందం, భవాని దంపతుల మూడవ సంతానమైన సృజన్ హైదరాబాద్‌లోని బీసీ సంక్షేమ హాస్టల్లో ఉంటూ ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నాడు. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో 477 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి అయినప్పటికీ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించడం విశేషంగా నిలిచాడు. అత్యధిక మార్కులు సాధించిన బీసీ హాస్టల్ విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సృజన్‌కు రూ.10,000 నగదు పారితోషికంతో పాటు ప్రశంసా పత్రాన్ని కూడా అందజేసింది.హైదరాబాద్ లో కలెక్టర్ ప్రియాంక చేతుల మీదుగా ఈ ప్రోత్సాహకాన్ని స్వీకరించడం కుటుంబ సభ్యులకు ఆనందాన్ని కలిగించింది.సృజన్ కుటుంబం విద్యకు ఎంతో





ప్రాధాన్యత ఇస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. సదానందం, భవాని దంపతులకు ముగ్గురు సంతానం ఉండగా, పెద్ద కుమార్తె హరిణి న్యాయ విద్యను అభ్యసిస్తోంది. రెండవ కుమారుడు డిగ్రీ చదువుతుండగా, మూడవ సంతానమైన సృజన్ ఇంటర్‌లో ప్రతిభ కనబరిచి కుటుంబానికి మరింత గౌరవాన్ని తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, బంధువులు మరియు స్థానికులు సృజన్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివితే నిరుపేద కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సృజన్ నిరూపించాడని వారు అభిప్రాయపడ్డారు.

## కొనరావుపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ.



కొనరావుపేట మండలం /ప్రజాదివాస్ మే 14
కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు రైస్ మిల్లును జిల్లా ఎస్పీ సందర్శించి విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి తెలుసుకున్నారు.ధాన్యం లోడింగ్ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్ యాజమాన్యానికి సూచించారు.అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలు అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులుదృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలిపారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఎస్పీ వెంట సి.ఐ రవీందర్, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్- బడి బాట కార్యక్రమాలు :

- ప్రైవేట్ స్కూల్ వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

ప్రైవేటు స్కూలు వద్దు ప్రభుత్వ బడి ముద్దు అంటూ జగిత్యాల జిల్లా వెలగటూర్ మండలం స్తంభంపల్లి గ్రామ ఉన్నత పాఠశాల మరియు మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ భూపెల్లి రాజయ్య ఎస్ఎంసి చైర్మన్ బండ్ర మౌనిక వేణు ముఖ్య అతిథిగా హాజరై బడిబాట కార్యక్రమాన్ని జీపీ ఆఫీసు నుండి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ భూపెల్లి రాజయ్య విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం విద్య కొరకు విద్యార్థుల కొరకు ఎంతో ఖర్చు చేస్తుందని తెలుపుతూ పిల్లలను అనవసరంగా ప్రైవేట్ స్కూల్ కి పంపవద్దని విద్యార్థులను ప్రైవేట్ స్కూల్లో చేర్పించి తల్లిదండ్రులు లక్షల రూపాయల ఖర్చు చేసి అప్పుల పాలై ఇబ్బంది పడుతున్నారని అందుకే మన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించిందని ఇంగ్లీష్ మీడియం విద్యతోపాటు కంప్యూటర్ విద్య కూడా అందిస్తుందని సకల సౌకర్యాలు కల్పించి మన రాష్ట్ర ప్రభుత్వం విద్య కొరకు విద్యార్థుల శ్రేయస్సు కొరకు పాటుపడుతుందని అందుకే ప్రైవేటు పాఠశాలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపాలని ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అంటూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు అనంతరం ఎస్ఎంసి చైర్మన్ బండ్ర మౌనిక వేణు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను విద్యార్థులకు మన ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తుందని ఇదే కాక మధ్యాహ్నం భోజనం సకల సౌకర్యాలతో విద్యార్థులకు విద్యను అందిస్తుందని అందుకే విద్యార్థుల తల్లిదండ్రులు అనవసరంగా ఖర్చు చేసుకొని ప్రైవేట్ స్కూలుకు విద్యార్థులను పంపవద్దని ప్రభుత్వ బడిలో చేర్పించాలని తెలియజేశారు తదనంతరం జడ్పీహెచ్ఎస్ మరియు ఎంపీపి ఎస్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ , గుగ్గిళ్ళ. రవీందర్ లు, మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం విద్యార్థుల కోసం చాలా ఖర్చు




చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలతో తగు ఏర్పాట్లు ఉచిత విద్య అందించడానికి విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు విద్యతో పాటు ఉదయం టిఫిన్స్ మధ్యహన బోజనము యూనిఫాం బుక్స్ అన్ని సకల సౌకర్యాలు ఏర్పాటుకు సర్కార్ ముందు ఉన్నదని తెలియజేస్తూ ప్రైవేట్ స్కూలుకు పిల్లల్ని పంపవద్దని ప్రభుత్వ బడికి పంపియాలని విద్యార్థుల తల్లిదండ్రులకి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ఉపాధ్యాయులు రాజేశ్వరి కల్పన పోడేటి సంధ్య కాంపల్లి మమత జెడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ లో టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం

ముస్తాబాద్ /మే 14 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా ఈరోజు ముస్తాబాద్ గ్రామంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం హైరిస్క్ గ్రామాలలో ఎక్స్రే రే కార్యక్రమం జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ మరియు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశాల మేరకు పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఆఫీజ గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో





నిర్వహించడం జరిగింది ఈరోజు తేది 14-05-2026, 108 మంది హైరిస్క్ వాళ్లకి ఎక్స్రే రే తీయడం జరిగింది. ఇట్టి పరీక్షల్లో అబ్నార్మల్ గా ఉన్నవారికి పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్షలు నిర్వహించి టీబి రోగ నిర్ధారణ జరిగిన వారికి ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని వైద్యాధికారి అఫీజ్ అన్నారు ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మరియు ఉపసర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి మరియు హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్ టీబి సూపర్వైసర్స్ మహిపాల్ మరియు జేత్య, మరియు ఎం.ఎల్.హెచ్.పి ఉదయ్ , రమ్య ఎక్స్రే రే టెక్నీషియన్ బాలు, మరియు ఏఎన్ఎంలు రేణుక, రాజనర్సమ్మ మరియు ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగింది.

# మంతుర్లో బూతు బంగ్లాలు

- వృధాగా ఉన్న పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- కుల సంఘాలకు ఇచ్చిన ప్రయోజనం



జిల్లా.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 1984లో సింగూర్ ప్రాజెక్టులో ముప్పునకు గురైన గ్రామాన్ని పున నిర్మాణం చేయడంతో పాటు వారికి అవస రమైన సౌకర్యాలు కల్పించడంతోపాటు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో పునరావాస కేంద్రంగా మంతుర్ గ్రామాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం నిర్మాణం చేసిన పశువుల ఆసుపత్రి తో పాటు మహిళలకు కుట్టు మిషన్, అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ పాఠశా లతో పాటు ఇతర భవనాల నిర్మాణం చేపట్టింది. మొదట్లో బాగానే ఉంది కానీ క్రమంగా వ్యవసాయ భూములు పూర్తిగ ప్రాజెక్టులో మునిగిపోవడంతో దానిపైన ఆధారపడిన పెద్ద రైతులు మాత్రం ఈ గ్రామాన్ని వదిలి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. స్థానికంగా ఉన్న వారికి ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం తో పాటు ఇతర నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం లక్షలు ఖర్చు చేసి భవనాలు నిర్మాణం చేశారు.కానీ క్రమంగా ఆ గ్రామానికి చెందిన ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో పర్యవేక్షణలోపమై లక్షలు ఖర్చు చేసి నిర్మించిన భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిపోయాయి. మండల కేంద్రానికి సుమారు 9 కిలోమీటర్ల దూరంలో గ్రామం ఉండడంతో మంతూర్ గ్రామంలో ప్రత్యేకంగా పశు వైద్యశాల కోసం భావన నిర్మాణం చేపట్టారు. కానీ ఎప్పుడు వైద్య సిబ్బంది మాత్రం అందుబాటులో ఉండరు... కనీసం ఆ భవనాన్ని తెరిచి నా పాపాన పోలేదు. దానికి అనుకొని ఉన్న మహిళా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం శిథిలావస్థకు చేరింది. ప్రధాన కారణం దాన్ని విని యోగించుకోకపోవడమే ప్రధాన కారణమని స్పష్టమవుతుంది. గ్రామానికి చెందిన యువతీ యువకులు మాత్రం స్వయం ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళు తున్నారు. ఇప్పటికే దాదాపుగా గ్రామం పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో ఉమ్మడి కుటుంబంలో చిందర మందరం అయ్యాయి (అంటే విడిపోయాయి). దానికి తోడు గ్రామంలో ఉన్న యువతి యువకులకు ఉపాధి కల్పించేం దుకు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలు మూతపడడంతో విధి లేని పరిస్థితిలో ఉన్న వాళ్లు కూడా వలస వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా ఆ గ్రామంలో ఉన్న నిరుద్యోగులను వేళ్లపై లెక్క పెట్టొచ్చు. దీనికి ప్రధాన కారణం అధికార పర్యవేక్షణ అని చెప్పవచ్చు. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో నిర్వాణ కొనసాగిస్తున్న శిక్షణ కేంద్రాలు మూతపడిన అధికారులు మాత్రం బినామీ పేర్లతో ప్రభుత్వ నిధులను దోచుకుంటున్నారు. ఇదంతా పక్కన పెట్టిన గ్రామంలో ఉన్న ప్రభుత్వ భవనాలను వినియోగం లోకి తీసుకువస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు కనీసం కుల సంఘాలకు ఆ భవనాలు అప్పగించిన ఎంత కొంత ఉపయోగపడే అవకాశం ఉందని చెప్పవచ్చు.

## జగిత్యాల రహదారిపై సిరిసిల్ల జిల్లా వల్లంపట్ల గ్రామస్థుడి అనుమానాస్పద మృతి

- రోడ్డుపై శవమైన పరుశురాం..
పక్కనే నిలిపి ఉన్న ఇండికా కారు
- క్లూస్ టీంతో రంగంలోకి దిగిన పోలీసులు: సిరిసిల్ల వ్యక్తి మృతిపై ఆరా

రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ మే 14
జగిత్యాల-ధర్మారం రహదారిపై సిరిసిల్ల జిల్లాకు చెందిన వ్యక్తి మృతదేహం లభ్యం కావడం కలకలం రేపింది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల



గ్రామానికి చెందిన పరుశురాం అనే వ్యక్తి గురువారం ఉదయం రోడ్డుపై శవమై కనిపించాడు. మృతదేహం పక్కనే ఇండికా కారు పార్కింగ్ చేసి ఉండటం, రోడ్డుపై గాయాలతో పరుశురాం పడి ఉండటంతో ఇది హత్యనా లేక రోడ్డు ప్రమాదమా అన్నది మిస్టరీగా మారింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం సహాయంతో ఆధారాలు సేకరించారు. మరణానికి గల కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

# కొనరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పకడ్బందీగా అమలు చేయాలి
- సైబర్ మోసాలపై,రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలి



కొనరావుపేట మండలం / ప్రజాదివాస్ మే 14
జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే కొనరావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించి ,కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా,పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి,చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తరచు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,వాహనదారులుకు హెల్మెట్,సిట్‌బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్ధాలు, మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో పని చేసే బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.అనుకోని సంఘటనలు జరిగినప్పుడు వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు.ఎస్పీ వెంట సి.ఐ రవీందర్, ఎస్.ఐ ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# 31 మే 2026న తెలంగాణ అమరవీరుల స్మారక స్తూప ఆవిష్కరణ బహిరంగ సభ

**- అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టి యు జేఏసీ ఉటి జేఏసీ పిలుపు**

డిండి చింతపల్లి గ్రామంలో నిర్మాణం చేసినటువంటి తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు టీఎన్జీవో భవన్లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి కాంపల్లి సాయిలు సభా అధ్యక్షత వహించారు,స్తూప ఆవిష్కరణ కు సంబంధించిన విషయాలను చర్చించడం జరిగింది. అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కులాలకు మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని అమరవీరుల స్థూపం ఆవిష్కరణ ను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో గోడపత్రికను టియు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, టీజేఏసీ నాయకులు కలుముల నాసరయ్య, శ్రీను,రవి గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని, అలాంటి అమరవీరులను స్మరించుకోవడం తెలంగాణ ప్రజలుగా మన బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా నేటికీ తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల కుటుంబాలను గానీ, ఉద్యమకారులను గానీ ప్రభుత్వాలు కనీసం గుర్తించకుండా, కనీస గౌరవం ఇవ్వకుండా ప్రవర్తించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజా పాలన అంటూ ఉద్యమకారులను మభ్యపెడుతూ, కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ఉద్యమకారులకు ఇంటి స్థలాలు, పెన్షన్, గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు తదితర సంక్షేమ పథకాలను అందించడం విస్మరించిందని పేర్కొన్నారు. అనేకమంది ఉద్యమకారుల కుటుంబాలు రోడ్లమీద పడ్డాయని, ప్రభుత్వ నిర్లక్ష్యాల వల్ల ఉద్యమకారుల గుండెలు ఆగిపోతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలమూరు జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు




విఫలమవుతున్నాయని, నేటికీ కల్వకుర్తి, నెట్టెంపాడు, జూరాల తదితర ప్రాజెక్టులను అర్థంతరంగా విడిచిపెట్టాయని, తద్వారా వ్యవసాయానికి సాగునీరు అందక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రైతంగం అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో టి.యు.జె.ఎ.సి ఉ టీజేఏసీ నాయకులు రాష్ట్రప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ మార్వాడి సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సాయిలు, ఐ ఎఫ్ టి యు జాతీయ కార్యదర్శి షేక్ షావలి, ప్రజా నాట్యమండలి కళాకారుడు బల్లె జగన్, రాష్ట్ర నాయకులు బీరం శేఖర్ రెడ్డి, కళాకారుడు రాజేష్,టి యు జె ఎ సి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సౌటా సంజీవ్ కుమార్, సభ్యులు బాలస్వామి, బాల కాశి తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ కోర్టుల రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు భద్రాచలం బార్ అసోసియేషన్ వినతిపత్రం**

షెడ్యూల్డ్ ఏరియాల్లో అమలులో ఉన్న మొబైల్ కోర్టుల వ్యవస్థను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఆర్.టి. నెం.70 తేదీ 06-02-2026 ను పునఃపరిశీలించి ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ కోరింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భద్రాచలంలో కలిసి భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్లశీ వెంకట్రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ,



ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ కోర్టులను రద్దు చేసి తిరిగి ఆ బాధ్యతలను ఆర్డీవోలు, సబ్ కలెక్టర్లకు అప్పగించడం వల్ల గిరిజనులు మరియు పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని మంత్రికి వివరించారు. అలాగే, మొబైల్ కోర్టుల ఏర్పాటు వెనుక ఉన్న హైకోర్టు తీర్పులు, చట్టపరమైన అంశాలను ప్రభుత్వం పూర్తిగా పరిగణనలోకి తీసుకోకుండా ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో న్యాయ సేవలు కొనసాగాలంటే జి.ఓ.ను వెంటనే పునఃసమీక్షించాలని కోరారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కొడాలి శ్రీనివాసన్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శాలువాతో ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఆయన మరింత సేవా భావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. స్థానిక ఎమ్మెల్యే తెల్లశీ వెంకట్రావు కూడా కొడాలి శ్రీనివాసన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, వలవల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# చౌల్లపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**- జె.నరేందర్ అసిస్టెంట్ ప్రొఫెసర్,వ్యవసాయ శాస్త్ర విభాగం**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో పని చేస్తున్న, వ్యవసాయ కళాశాల, వరంగల్ మరియు వ్యవసాయ శాఖ సహకారంతో చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం గురువారం రోజు ఆత్మకూరు మండల్, చౌల్లపల్లి గ్రామం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జె. నరేందర్ (అసిస్టెంట్ ప్రొఫెసర్, వ్యవసాయ శాస్త్ర విభాగం), మాట్లాడుతూ రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం




జరిగింది. అందులో భాగంగా తక్కువ యూరియా వాడకం వల్ల కలిగే లాభాల గురించి ,పంట మార్పిడి చేయడం వల్ల కలిగే లాభాల గురించి, సమర్థవంతమైన నీటి యాజమాన్య పద్ధతుల పైన ,భూసారం పెంచడానికి చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల పైన మరియు సేంద్రీయ వ్యవసాయం చేయడం వల్ల కలిగే లాభాల గురించి ,రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇ ఆర్.జి.ప్రజ్ఞ (అసిస్టెంట్ ప్రొఫెసర్- వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగం) మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యన్మయంగా అవశేషాలను భూమిలోనే కుళ్ళబెట్టే డికంపోజర్లు లేదా స్టబుల్ మల్చర్ వంటి యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలియచేసారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జి. ప్రవల్లిక మాట్లాడుతూ,రైతులకు సూచించిన సాంకేతిక పద్ధతులను ఆచరణలో పెట్టాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థినీలు ఎస్.శైలు , టి.శ్రుతి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డును ఆక్రమించి బోర్డులు పెట్టకూడదు

**-ఆర్మూర్ ట్రాఫిక్ ఎస్ఐ రఘుపతి**



ఆర్మూర్ పట్టణంలో ఎవరు రోడ్డును ఆక్రమించి బోర్డులు పెట్టకూడదని, అలా పెట్టడం వల్ల వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ రఘుపతి తెలిపారు. బుధవారం పట్టణంలో మున్సిపల్, పలు బోర్డులను తీసేసినట్టు తెలిపా రు. కావున వ్యాపారులు పోలీస్ శాఖ, మున్సిపల్ శాఖకు సహకరిస్తూ ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలుగకుండా ఎవరు బోర్డులను, వ్యాపార వస్తువులను రోడ్డుపై పెట్టకూడదన్నారు. ఇందులో పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీసాశాఖ సంయుక్తం గా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బోర్డులు తీసుకెళ్తున్న పోలీసులు సిబ్బంది మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చేశారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్

**- కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**
**- పేదలు ఆనందోత్సవాలతో గృహ ప్రవేశాలు ఏళ్ల బాల్రెడ్డి**

ముస్తాబాద్ /మే 14 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో గూడు లేని పేదలు ఉండకూడదన్నదే ప్రజా ప్రభుత్వం లక్ష్యమన్న ఏళ్ల బాల్ రెడ్డి ముస్తాబాద్ మండల కేంద్రంలో జక్కిన పెళ్ళి అమృతమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన నాయకులు త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణి కార్యక్రమంలో అర్హులందరికీ ఇండ్ల పంపిణి చేయనున్నట్లు వెల్లడి నిరుపేదల స్వంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడి నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించిన లబ్ధిదారులకు కెకే మహేందర్ రెడ్డి చిరు కానుక నూతన పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,ఆరుట్ల మహేష్ రెడ్డి, కొప్పు రమేష్,యారటి కర్ణాకర్,దుబ్బాక రాజు,శీల ప్రశాంత్,గూడూరు బాబు, బండారి సాయి,నల్ల బుచ్చయ్య,ముక్క నర్సింలు,గణేష్,అనిల్,దిలీప్,ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు

# సిరిసిల్ల జిల్లా డిగ్రీ బాలికల హాస్టల్ భవన పనుల్లో వేగం పెంచాలి: సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



వేములవాడ / ప్రజాదివాస్ మే 14

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో జిల్లా డిగ్రీ బాలికల హాస్టల్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాల ఆవరణలో జిల్లా డిగ్రీ బాలికల హాస్టల్ భవన నిర్మాణ పనులు కొనసాగుతుండగా, గురువారం జిల్లా కలెక్టర్ పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం: భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం 2 కోట్లు

**- భీమేశ్వరాలయంలో హుండీ లెక్కింపు: భారీగా పెరిగిన ఆదాయం**
**- భీమేశ్వర స్వామికి 175 గ్రాముల బంగారం, 12 కిలోల వెండి కానుకలు**

వేములవాడ / ప్రజాదివాస్ మే 14



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారి హుండీ ఆదాయాన్ని ఆలయ అధికారులు వెల్లడించారు. గత 44 రోజుల కాలానికి గాను భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా 2,00,17,810 రూపాయల నగదు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. నగదుతో పాటు 175 గ్రాముల మిశ్రమ బంగారం, 12 కిలోల 200 గ్రాముల మిశ్రమ వెండిని భక్తులు హుండీలో సమర్పించారు. ఆలయ ఈవో రమాదేవి, కరీంనగర్ ఏసీ ఆఫీస్ ప్రతినిధి రాజమౌళి పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది మరియు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# బస్వాపూర్ గ్రామపంచాయతీలో ఇంటింటా జనగణ సర్వే కొనసాగింపు..




జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామపంచాయతీలో ఇంటింటా జనగణ సర్వే కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సర్వే నిర్వహణను పర్యవేక్షించేందుకు జుక్కల్ మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ ఉమేష్, విజిఐఎస్ మండల ఈసీ సామి దాస్ పాల్గొన్నారు.అలాగే గ్రామ సర్పంచ్ వి. రమణ సురేష్, ఉపసర్పంచ్ అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి భారద్వాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ బి. రాజు, జనగణ సర్వే అధికారి సాధన, టీచర్, గృహ లబ్ధిదారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రభుత్వం చేపట్టిన జనగణ సర్వేలో ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

# డోంగ్లీ మండలం మారేపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం..



డోంగ్లీ మండలం మారేపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్ రావు పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నిజాంసాగర్ మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..



నిజాంసాగర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు మరియు కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.అనంతరం అచ్చంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని లింగంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు, డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్

**- ఎంఎస్యుఐ నాయకులు రామావత్ సంతోష్, నల్లవెల్లి యశ్వంత్, లడ్డు యాదవ్**

చీూఖ× రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఒ డిసిసి అధ్యక్షులు అచ్చంపేట మీూా డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్ గారి పిలుపుమేరకు, నీట్ ఎగ్జామ్ రద్దు విషయం: ఎగ్జాంలో అవకతోకలు జరిగి రద్దు కావడం వలన విద్యార్థులకు నష్టం జరగడంతో చీూఖ× నాగర్ కర్నూలు జిల్లా విద్యార్థుల భాగం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం లో విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి ఒ చీూా సంస్థను రద్దు చేయాలి. అని చీూఖ× జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి యశ్వంత్ (రాఖ), తాలూకా అధ్యక్షులు లడ్డు యాదవ్ , జిల్లా జనరల్ సెక్రెటరీ దాసరి కార్తీక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రహీం గారు, మన్ననూర్ సర్పంచ్ మంజుల రాజరాం డిమాండ్ చేయడం జరిగింది. 2015లో ూాఖ్రామీ, 2024లో చీజుజు, ఇప్పుడు 2026లో మళ్లీ చీజుజు పేపర్ లీక్ కావడం దేశ విద్యా వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం. 22 లక్షలకు పైగా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నా, కేంద్ర ప్రభుత్వం మాత్రం మౌనంగా ఉంది. ఇక విద్యార్థులు మౌనంగా ఉండరు. దేశవ్యాప్తంగా చీజుజు 2026 న్యాయ పోరాటాన్ని చీూఖ× ప్రారంభిస్తోంది.

**మా ప్రధాన 6 డిమాండ్లు:**

- చీూాను వెంటనే రద్దు చేయాలి
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి
- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో జదీ× దర్యాప్తు జరగాలి





- ప్రభావిత విద్యార్థులకు ఉచిత మానసిక ఆరోగ్య సహాయం అందించాలి
- చీజుజు 2026 విద్యార్థులకు ఉచిత న్యాయ సహాయం కల్పించాలి
- ఆర్థిక నష్టపరిహారం మరియు ఆర్థిక సహాయం అందించాల

విద్యార్థుల న్యాయం కోసం చీూఖ× చివరి వరకు పోరాడుతుంది. ఈ కార్యక్రమంలో దీప్తి సర్పంచ్ రమణ గౌడ్, వెంకటరమణ, పేరుమల వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, బాలస్వామి, రమేష్, శంకర్, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిరం పునఃనిర్మాణానికి భూమిపూజ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి..

బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండలం హంగర్గ గ్రామంలో హనుమాన్ మందిరం పునఃనిర్మాణ పనుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం రుద్రూర్ మండలం రానంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారుడు కాసుల సాయిలుకు ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, రుద్రూర్ మండల



ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.తదుపరి బాన్సువాడ పట్టణంలోని తన నివాసంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. బాన్సువాడ పట్టణానికి చెందిన 71 మంది లబ్ధిదారులకు రూ.71,08,236/-, బాన్సువాడ గ్రామీణ మండలానికి చెందిన 72 మంది లబ్ధిదారులకు రూ.72,08,352/-, నసురుల్లాబాద్ మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు రూ.30,03,480/- మొత్తాన్ని పంపిణీ చేశారు.మొత్తంగా 173 మంది లబ్ధిదారులకు రూ.1,73,20,068/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ, గ్రామీణ, నసురుల్లాబాద్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పాల్వంచలో రేపు మెగా జాబ్ మేళా 120 ఉద్యోగ ఖాళీల భర్తీకి కసరత్తు

**-జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**

**-నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన (శనివారం) పాల్వంచలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాల్వంచ పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో శనివారం ఉదయం 10 గంటల నుండి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది.?ప్రముఖ కంపెనీల్లో కొలువులు:ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ మరియు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయి.?అపోలో ఫార్మసీ: హైదరాబాద్‌లోని సంస్థలో 100 ఫార్మసిస్ట్, అసిస్టెంట్ మరియు అప్రెంటిస్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అర్హతను బట్టి నెలకు రూ. 12,500 నుండి రూ. 25,000 వరకు జీతం ఉంటుంది. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ : కొత్తగూడెం బ్రాంచ్ కోసం 20 బిజినెస్ డెవలప్‌మెంట్ మరియు యూనిట్ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీరికి రూ. 17,500 నుండి రూ. 30,000 వరకు వేతనంతో పాటు ఇతర అలవెన్సులు ఉంటాయి. అర్హతలు - సూచనలు : 19 నుండి 34 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ, బి.టెక్, ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలి. జిల్లాలోని అన్ని మండలాల అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు. మరిన్ని వివరాలకు 7207917714 (అపోలో) లేదా 9866774459 (శ్రీరామ్ ఇన్సూరెన్స్) నంబర్లను సంప్రదించవచ్చు.

# బండి సంజయ్ కుమారుడు భగీరథ్ ని వెంటనే అరెస్టు చేయాలి

**- బల్మూర్ మండల కేంద్రంలో సిపిఎం నాయకుల నిరసన**


మైనర్ బాలికపై అఘాయిత్యం చేసినటువంటి ఘటనలో ప్రోక్సో కేసు నమోదైన బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బల్మూరు మండల కేంద్రంలో డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సైదులు మాట్లాడుతూ బాధితురాలి తల్లిదండ్రులు స్వయంగా ఫిర్యాదు చేసినప్పటికీ నిందితుడిని అరెస్టు చేయకుండా వహించడం తగదని మండిపడ్డారు. కేంద్ర హోం సహాయ మంత్రి కుమారుడు కావడమే ఈ





నిర్లక్షానికి కారణమని ఆరోపించారు. రాజకీయ అండదండలతో తన కుమారున్ని కాపాడుకోవాలని బండి సంజయ్ ప్రయత్నాలు చేస్తున్నాడు అంటూ తెలిపారు. ఈ నిరసనలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి. రాములు, శివకుమార్, వెంకటయ్య, పర్వతాలు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల, అడ్డా కూలీలు సంఘం కార్యదర్శి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీను వైట్లతో శర్వానంద్ మూవీ



టాలీవుడ్ హీరో శర్వానంద్ ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉన్నారు. ఈ ఏడాది సంక్రాంతి కానుకగా విడుదలైన 'నారీ నారీ నడుమ మురారి' కుటుంబ ప్రేక్షకులను అలరించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అలాగే ఇటీవల విడుదలైన మోటోక్రాస్ రేసింగ్ నేపథ్యంలో తెరకెక్కిన 'బైకర్' కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందింది. ఈ విజయాల ఊపుతో శర్వానంద్ ఇప్పుడు వరుసగా విభిన్న కథలను ఎంపిక చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న 'భోగి' చిత్రంలో శర్వానంద్ నటిస్తున్నారు. 1960ల నాటి నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయికలుగా కనిపించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, ఇప్పుడు శర్వానంద్ తన తదుపరి చిత్రాన్ని హాస్య కథా చిత్రాల దర్శకుడు శ్రీను వైట్లతో చేయడానికి సిద్ధమైనట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలో శ్రీను వైట్ల మార్క్ కామెడీకి తోడు 'కాలయానం' అనే వైవిధ్యమైన అంశాన్ని జోడిస్తున్నట్లు సమాచారం. హాస్యంతో పాటు సైన్స్ ఫిక్షన్ అంశాలు కలిస్తే ప్రేక్షకులకు కొత్త తరహా అనుభూతి కలుగుతుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మొదట ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వారు ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని సమాచారం. ఇప్పుడు ఈ చిత్రాన్ని నిర్మాత అనిల్ సుంకర తన నిర్మాణ సంస్థ ద్వారా నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. 'నారీ నారీ నడుమ మురారి' తర్వాత శర్వానంద్-అనిల్ సుంకర కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి.జులై 2026 నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని, వచ్చే సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. ఇక హీరోయిన్ ఎంపిక విషయంలో కూడా ఆసక్తికర చర్చ సాగుతోంది. తొలుత పూజా హెగ్డే, మమితా బైజు పేర్లు వినిపించినా, తాజా సమాచారం ప్రకారం మిస్ ఇండియా రన్నరప్ మానస వారణాసిని హీరోయిన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి, శర్వానంద్ సరసన నటించేందుకు అంగీకరించినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.ఒకవేళ ఇదే నిజమైతే శర్వానంద్-మానస జోడీ వెండితెరపై కొత్త ఫీల్‌ను తీసుకురావడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కథా పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే చిత్రబృందంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సమాచారం.

# భర్తతో విడిపోతున్నట్టు రూమర్లు.. స్పందించిన నటి మౌనీరాయ్



తన భర్త సూరజ్ నంబియార్‌తో విడిపోతున్నట్టుగా వచ్చిన రూమర్లపై నటి మౌనీరాయ్ స్పందించారు. అవాస్తవాలను ప్రచారం చేయడం మానుకోవాలని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. తమ వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేశారు. మౌనీరాయ్, సూరజ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో కావడంతో విడిపోతున్నారన్న ప్రచారం జరగ్గా నటి రియాక్ట్ అయ్యారు.సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మౌనీరాయ్ కొన్ని రోజులుగా భర్తతో ఉన్న ఫొటోలు పోస్ట్ చేయలేదు. మరోవైపు, సూరజ్ నంబియార్ ఇన్‌స్టాలో పెళ్లి ఫొటోలు కూడా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా అందుబాటులో లేకపోవడం గమనార్హం. అకౌంట్‌ను డిలీట్ చేసినట్టు సమాచారం. 2022 జనవరిలో సూరజ్ నంబియార్- మౌనీరాయ్ వివాహం జరిగింది. 'నాగిని' సీరియల్‌తో ఆకట్టుకున్న మౌనీరాయ్.. 'గోల్డ్', 'బ్రహ్మాస్త్ర' తదితర సినిమాల్లో నటించారు. 'కేజీయఫ్ చాప్టర్ 1' (కన్నడ), 'వేదా' (హిందీ) తదితర చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌తో అలరించారు.


# రెజ్లింగ్ నేపథ్యంలో పెద్ది మూవీ
## దంగల్‌తో పోల్చకుండా జాగ్రత్తలు





ప్రస్తుతం రామ్ చరణ్ అభిమానులు ఎదురుచూస్తోన్న చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. ఈ నేపథ్యంలో తాజాగా 'పెద్ది' ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా ఓ ఇంటర్వ్యూలో మేకింగ్ విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమా కూడా కుస్తీ (రెజ్లింగ్) నేపథ్యంలో సాగుతుంది. దీంతో ఇది బాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'దంగల్'ను గుర్తుచేయకుండా ఉండటమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు 'దంగల్' సినిమా అస్సలు గుర్తుకు రాకూడదనేది మా టీం ముందున్న అతిపెద్ద సవాలు. అందుకే సెట్ వర్క్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం. ఎక్కడా దంగల్‌ను పోలిన సెట్‌లు వేయలేదు. అలా ఉండకూడదనేదే ప్రధాన ఉద్దేశంగా పని చేశాం. ప్రేక్షకులు ఇదివరకే ఇలాంటి సెట్స్ చూశామనే భావన కలగకుండా ఉండటానికి మేము ఎన్నో ప్రయోగాలు చేశాం. 'పెద్ది'లో కొన్ని కొత్త ఆలోచనలు కూడా చేశాం' అని అవినాశ్ కొల్లా చెప్పారు. తన కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ స్క్రిప్ట్ అని, ఇలాంటి గొప్ప చిత్రానికి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని తెలిపారు. కథలోని ఎమోషన్‌ను ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా చేయడంలో తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ నటించిన ఈ సినిమాను రూ.300 కోట్ల భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నారు. మే 18న దీని ట్రైలర్ విడుదల కానుంది. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, దివ్యేందు, జగపతిబాబు, బొమన్ ఇరానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రుతిహాసన్ స్పెషల్ సాంగ్‌లో మెరవనున్నట్లు సమాచారం.

# బన్నీతో మరోమారు జతకట్టనున్న పూజా

బుట్టబొమ్మ పూజా హెగ్డే కు అదృష్టం పట్టిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. పూజా వరుసగా అరడజను సినిమాలు డిజాస్టర్ అందుకున్నాయి. ఈ లెక్కన పూజా హెగ్డే పేరు కూడా ఎక్కడా వినిపించ కూడదు. కానీ, అదేంటో ఈ చిన్నది వరుస ఫ్లాపులను అందుకున్నా అవకాశాలు మాత్రం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. ప్రస్తుతం పూజా చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమె నటించిన జననాయగన్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఇది కాకుండా హిందీలో వరుణ్ ధావన్ సరసన తేరా హో జాన్ సినిమాలో పూజా నటిస్తోంది. ఇందులో అమ్మడి అందాల ఆరబోత చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఇప్పుడు పూజా మరో లక్కీ ఛాన్స్ ని పట్టేసిందని సమాచారం. అల్లు అర్జున్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెల్సిందే. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో బన్నీ నటిస్తోన్న రాకా శరవేగంగా షూటింగ్ జరుపుకొంటుంది. దీని తరువాత బన్నీ, మరో కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ లో ఒక సినిమా చేయనున్న విషయం తెల్సిందే. ఈ చిత్రంలో బన్నీకి జోడిగా పూజా హెగ్డే పేరును అనుకుంటున్నారట. ఇప్పటికే బన్నీతో దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురంలో లాంటి సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ముచ్చటగా మూడోసారి ఈ జంట రొమాన్స్ చేయనున్నారు. త్వరలోనే లోకేష్ .. పూజాను అధికారికంగా సినిమాలోకి ఆహ్వానించనున్నాడట. అయితే పూజా అదృష్టం బానే ఉన్నా.. మార్కెట్ పరంగా బన్నీకి రిస్క్ అని కొందరు చెప్పుకొస్తున్నారు.




# కన్నడసీమలో తీవ్ర విషాదం
## గుండెపోటుతో నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ మృతి



కన్నడ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ నటుడు, నిర్మాత దిలీప్ రాజ్ (47) బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దిలీప్ రాజ్ మృతితో శాండల్‌వుడ్ దిగ్భ్రాంతికి గురైంది. ఈ వార్త తెలుసుకున్న 'కాంతార' నటుడు రిషబ్ శెట్టి సోషల్ మీడియా వేదికగా దిలీప్ రాజ్‌కు నివాళులు అర్పించారు. 'ఒక మంచి నటుడు, దర్శకుడు, నిర్మాత.. అన్నింటికీ మించి ఒక అద్భుతమైన మనిషి. మనం కలిసిన సందర్భాలు తక్కువైనా, మీ వ్యక్తిత్వం నా గుండెల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసింది. మీ ఆత్మకు శాంతి చేకూరాలి' అంటూ రిషబ్ శెట్టి ఎమోషనల్ పోస్ట్ చేశారు.దిలీప్ రాజ్ కేవలం నటుడిగానే కాకుండా నిర్మాతగా, డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా కూడా కన్నడ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. పునీత్ రాజ్‌కుమార్ నటించిన 'మిలనా' చిత్రంలో ఆయన పోషించిన ప్రతినాయకుడి పాత్ర ఆయన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచింది. 'యు-టర్న్', 'బాయ్‌ఫ్రెండ్' వంటి పలు విజయవంతమైన సినిమాలతో పాటు 'హిట్లర్ కళ్యాణ' వంటి పాపులర్ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. ఆయన మృతి పట్ల కన్నడ సినీ ప్రముఖులు మరియు అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# కేన్స్‌లో అలియా కామెంట్స్.. నెట్టింట విమర్శలు



బాలీవుడ్ అగ్ర కథానాయిక అలియా భట్ ప్రస్తుతం ఫ్రాన్స్‌లో జరుగుతోన్న 79వ కేన్స్ ఫెస్టివల్‌లో సందడి చేస్తున్నారు. ఈ వేదికగా భారతీయ చిత్ర పరిశ్రమలో పురుషాధిక్యత గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాశంగా మారాయి. భారతీయ బాక్సాఫీస్ వద్ద కేవలం పురుష ఆడియన్స్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని సినిమాలు తీయడాన్ని ప్రశ్నించారు."ప్రపంచవ్యాప్తంగా 'బార్బీ' లాంటి మహిళా ప్రధాన చిత్రాలు భారీ విజయాన్ని సాధిస్తున్నాయి. కానీ, భారత్‌లో మాత్రం ఎప్పుడూ హీరో ప్రాధాన్యం కలిగిన చిత్రాలే ఎక్కువగా తీస్తున్నారు. 75 శాతం సినిమాలు మాస్ ఆడియన్స్‌ను దృష్టిలోపెట్టుకుని రూపొందిస్తున్నారు. మరి మహిళా ప్రేక్షకుల సంగతేంటి? వారికి కావాల్సిన సినిమాలు ఎవరు తీస్తారు?. నేను హీరో ప్రధానంగా సాగే యాక్షన్ సినిమాలు తీయొద్దని చెప్పడం లేదు.. కానీ సినిమాలు ఒక వర్గం కోసం మాత్రమే కాదని.. అందరి కోసం రూపొందించాల్సిన అవసరం ఉందని చెబుతున్నా. సినిమాల్లో ప్రధాన పాత్రలో ఎవరు నటిస్తున్నారనేది ప్రేక్షకులు చూడరు. వాళ్లు కథను మాత్రమే చూస్తారు" అని అలియా స్పష్టం చేశారు.

ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా.. నెటిజన్‌లు అలియాను విమర్శిస్తున్నారు. గతంలో తన భర్త నటించిన 'యానిమల్' హింసాత్మకంగా ఉందని కామెంట్స్ వచ్చినప్పుడు అలియా ఆ చిత్రాన్ని సమర్థించడాన్ని గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు కేన్స్‌లో ఇలా మాట్లాడటం ఎందుకంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరోవైపు 'ధురంధర్' చిత్రంపై ఆమె ఇప్పటికీ మౌనం వహించడాన్ని కూడా తప్పు పడుతున్నారు.